

బ్రహ్మోత్సవ కాంతులు

రాపూరు: లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధమైంది. ఆది వారం అంకురార్పణ నిర్వహించనున్నారు.



బేల్దారి మృతి

గుర్తుతెలియని కారు ఢీకొని బేల్దారి మృతిచెం దిన ఘటన శనివారం రాత్రి చెంబడి పాళెం వద్ద చోటు చేసుకుంది. - 8లో



గుర్తుతెలియని వాహనాన్ని..

ఆగి ఉన్న వాహనాన్ని కారు ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు మృతిచెందిన ఘటన ఐతేపల్లె వద్ద చోటు చేసుకుంది. - 8లో

న్యూస్‌రీల్

జగన్ ముఖ్యమంత్రి కావాలని పూజలు



వరసిద్ధి వినాయకుడి ఆలయం వద్ద నూకతోటి రాజేష్ దంపతులు

వరదయ్యపాళెం: ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డే సీఎం కావాలని కోరుతూ కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్, ఆయన సతీమణి చైతన్య భాను ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం ఆయన తన మిత్రుడు భానుప్రకాష్ రెడ్డి కుటుంబీకులతో కలసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. పేదలకు మేలు చేసిన జగనన్న మళ్లీ సీఎం అయ్యేలా ఆశీర్వదించాలని స్వామివారిని వేడుకున్నట్టు ఆయన పేర్కొన్నారు.

శాస్త్రోక్తంగా తైలాభిషేకం



ప్రత్యేక అలంకరణలో శనీశ్వరస్వామి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలోని శనీశ్వరస్వామికి శనివారం శాస్త్రోక్తంగా తైలాభిషేకం నిర్వహించారు. స్వామివారికి నువ్వుల నూనె, మంచి నూనె, పాలు, పెరుగు, చందనం, నారికేళం, కలశ జలాలతో అభిషేకం చేశారు. అనంతరం స్వామివారిని పుష్పాలతో విశేషంగా అలంకరించారు. విశేష పూజలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

ఘనంగా చిన్న కొట్టాయి ఉత్సవం



స్వామి, అమ్మవార్లకు అభిషేకాలు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో చిన్నకొట్టాయి ఉత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అలంకార మండపంలో స్వామి,అమ్మవార్లకు విశేష అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను ఆలయంలో ఊరేగించారు. భక్తులు పాల్గొని మొక్కులుతీర్చుకున్నారు. ఈవో ఎస్వీ నాగేశ్వరరావు, పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు.

అద్వితీయం..పరిణయోత్సవం





తిరుమలలో శ్రీపద్మావతి పరిణయోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. రెండో రోజు శనివారం శ్రీ మలయప్ప స్వామివారు అశ్వవాహనాన్ని అధిరోహించి వేంచేపు చేయగా, వెంట స్వర్ణ పల్లకీలో శ్రీదేవి, భూదేవి అనుసరించారు. అనంతరం బంగారు తిరుచ్చిలో తిరువీధులగుండా ఊరేగుతూ ఆలయ ప్రవేశం చేశారు. - తిరుమల

అశ్వ వాహనంపై ఊరేగుతున్న మల్లప్ప స్వామి(ఇన్‌సెట్) ఉద్యానవనంలో ఊయలూగుతూ..

నేత్రపర్వం..జాతర మహోత్సవం



తిరుపతి గ్రామ దేవత తాతయ్యగుంట గంగమ్మ జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. శనివారం దొర వేషధారణలో భక్తులు సందడి చేశారు. కళాకారుల నృత్యాలు, డప్పు వాయిద్యాలు స్థానికులను ఉర్రూతలూగించాయి. - తిరుపతి కల్చరల్



ఆకట్టుకున్న భక్తుల వేషధారణ(ఇన్‌సెట్) ప్రత్యేక అలంకరణలో గంగమ్మ తల్లి

కాల్చింది నాని అన్నే!

'అన్న(పులివర్తి నాని) ఫైర్ కూడా ఆన్‌చేశారు.. త్వరగా రండి' అంటూ తన అనుచరుడు అన్న మాటలు ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిక్‌గా మారాయి. గత మంగళవారం తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా వర్సిటీ వద్ద టీడీపీ అల్లరి మూకలు వీరంగం సృష్టించాయి. వైఎస్సార్‌సీపీ నేతల కార్లు, వాహనాలు ధ్వంసం చేశాయి. స్థానికులను భయభ్రాంతులకు గురిచేశాయి. ఆ వీడియోలు, ఆడియోలు పరిశీలిస్తే పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇందులో మహిళా యూనివర్సిటీ వద్ద నానిపై దాడి జరగలేదని, ఆయనకు అసలు గాయాలు కూడా అవ్వలేదని తేటతెల్లమవుతోంది. కేవలం కారుపైన మాత్రమే దాడి జరిగినట్లు వీడియో బయటపడింది. పులివర్తి నానికి కాలు, చేయి విరిగినట్లు చెబుతున్నవన్నీ అబద్ధాలేనని ఆస్పత్రి వర్గాలు వెల్లడించడం దీనికి మరింత బలాన్ని చేకూర్చుతున్నాయి.

రక్షకుడి రక్తం చిందేలా మహిళా వర్సిటీ వెలుపల పోలీసులపై రాళ్లతో దాడిచేస్తున్న 'పచ్చ'మూక(ఫైల్)



- తన అనుచరుడి ఆడియో లీక్
- గన్‌మన్ తుపాకీ లాక్కుని గాల్లోకి ఫైర్ చేసిన చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నాని
- కార్యకర్తలను రెచ్చగొట్టి.. పోలీసులపైకి ఉసిగొల్పి..
- రోడ్డుపై బైఠాయించొద్దని ప్రాధేయపడిన సీఐ
- సీఐని చుట్టుముట్టి మూకుమ్మడి దాడి
- గొడవచేసి.. కాల్పులు జరిపి.. ఆపై గాయాలైనట్టు నాని నాటకం
- గాయాలేవీ లేకుండానే కట్లు కట్టించుకున్నట్లు చెబుతున్న ఆస్పత్రి వర్గాలు

సాక్షి, టాస్క్‌ఫోర్స్: సార్వత్రిక ఎన్నికలు ఈనెల 13న అత్యంత పకడ్బందీగా నిర్వహించారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంని చేసుకునేందుకు ఓటర్లు నిశ్చయించారు. ఇందులో భాగంగానే ఎన్నడూ లేని విధంగా వేకువ జాము నుంచే పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు క్యూ కట్టారు. దీన్ని జీర్ణించుకోలేని కూటమి నేతలు ఓటింగ్ శాతాన్ని తగ్గించేందుకు విధ్వంసాలకు తెగబడ్డారు. చంద్రగిరి నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి పులివర్తి నాని అనుచరులు రామచంద్రాపురం మండలం, బ్రాహ్మణకాలువ, చంద్రగిరి మండలంలోని కాసిపెంట్ల, రామిరెడ్డిపల్లె పోలింగ్ కేంద్రాల్లో రిగ్గింగ్‌కు అడ్డుగా ఉన్న ఏజెంట్లు, స్థానిక నాయకులపై దాడిచేశారు. అంతటితో ఆగకుండా బ్రాహ్మణకాలువ దళితవాడ, రామిరెడ్డిపల్లెలో కొట్టాల చంద్రశేఖరరెడ్డి ఇంటిని ధ్వంసం చేశారు. చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వాహనాన్ని తగులబెట్టారు. మరో కారుని ధ్వంసం చేశారు.

స్ట్రాంగ్ రూమ్ వద్ద బీభత్సానికి సూత్రధారులు పచ్చమూకలే

పోలింగ్ పూర్తయిన తరువాత ఈవీఎంలను తిరుపతి మహిళా యూనివర్సిటీ వద్ద భద్రపరిచారు. వీటి భద్రత దృష్ట్యా ఆ ప్రాంతమంతా 144 సెక్షన్ అమలు చేశారు. అయినా స్ట్రాంగ్ రూమ్ పరిసర ప్రాంతాల్లో పులివర్తి నాని అనుచరులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. అల్లర్లు సృష్టించేందుకు పక్కా ప్లాన్ ప్రకారం రాడ్లు, కర్రలు చేతబట్టుకొచ్చారు. వైఎస్సార్‌సీపీ స్టిక్కర్‌తో ఉన్న ద్విచక్ర వాహనాన్ని కిందపడేసి ధ్వంసం చేసి నిప్పంటించారు. దీనిపై స్థానికులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు టీడీపీ శ్రేణులను ప్రశ్నించారు. మద్యం మత్తులో ఉన్న పులవర్తి నాని అనుచరులు వారిపై దాడికి దిగారు. అల్లర్లను కంట్రోల్ చేసేందుకు పోలీసులు రంగంలోకి దిగి పచ్చమూకలను చెదరగొట్టేందుకు ప్రయత్నించారు. ఇదేదో తప్పెనైట్టు పులవర్తి నాని తన చుట్టూ ఉన్న అనుచరులను పోలీసులపైకి ఉసిగొల్పారు. ఇదే అదునుగా పచ్చమూకలు పోలీసులపైకి దాడికి తెగబడ్డారు. పోలీసులు లాఠీ చార్జ్ చెయ్యడంతో ఇది అన్యాయం అంటూ పులివర్తి నాని, తన అచరులతో రోడ్డుపై బైఠాయించారు. 144 సెక్షన్ అమలులో ఉండగా ఆ ప్రాంతంలో ఎటువంటి ధర్నాలు, ఆందోళనలు చేయకూడదని తిరుపతి రూరల్ సీఐ సమీమ్‌అహ్మద్ నచ్చజెప్పేందుకు వెళ్లగా.. పులవర్తి నాని సైగతో పచ్చమూకలు ఆయనపై తిరగబడ్డారు. సీఐని చుట్టుముట్టి కర్రలు, రాళ్లతో దాడికి పాల్పడ్డారు.

నిక్షేపంగా నాని



మహిళా వర్సిటీ వద్ద ధర్నా చేస్తున్న నానికి గాయాలెక్కడ?

నాటకాల నాని



తీవ్రంగా గాయపడినట్టు ఆస్పత్రిలో చేరిన నాని

'కట్టు' కథల నాని



నాటకం రక్తి కట్టింది.. ఇక కట్లు అవసరం లేదులే..

పులివర్తి నాని హై డ్రామా

టీడీపీ అభ్యర్థి పులివర్తి నానిపై అసలు దాడే జరగలేదని, అతనికి గాయాలే అవ్వలేదని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. కారులో ఉన్న పులివర్తి నాని వాహనంపై గుర్తుతెలియని వ్యక్తులు దాడికి యత్నించారు. విషయం తెలుసుకున్న పులివర్తి నాని కారు దిగి పరుగెత్తుకెళ్లారు. ఇదంతా వీడియోలో రికార్డు అయ్యింది. ఆ తరువాత కాసేపటికి గన్‌మన్ వద్ద ఉన్న తుపాకీ తీసుకున్న పులివర్తి నాని గాల్లోకి కాల్పులు జరిపారు. అయితే గన్‌మన్ ఈ కాల్పులతోనే గాయపడ్డారా? అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పులివర్తి నానినే గన్ ఫైర్‌చేశారు.. అన్నదానికి తన అనుచరుడు టీడీపీ నాయకుడికి ఫోన్‌చేసి మాట్లాడుతున్న ఆడియో ఒకటి బయటపడింది. గన్ ఫైర్‌చేసిన అనంతరం పులివర్తి నాని సుమారు 2 గంటల పాటు స్ట్రాంగ్ పరిసరాల్లో కలియదిరిగారు. ఆ తరువాత తనపై వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు దాడిచేశారని, ఆ దాడి కారణంగా స్పృహతప్పి పడిపోయినట్లు నటించారు. ఆపై ఓ ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లి తాను గాయపడినట్లు సర్టిఫికెట్ ఇవ్వమని డిమాండ్ చేశారు. ఆ వైద్యుడు స్విమ్స్‌కు వెళ్లమని సూచించారు. తన మందీమార్బలంతో కార్లలో స్విమ్స్‌కు చేరుకున్నారు. అక్కడ వైద్యులను నయానో భయానో బెదిరించి కాలు, చేయి ఫ్రాక్చర్ అయినట్లు కట్టుకట్టించుకుని మరుసటి రోజు వరకు స్విమ్స్‌లోనే చికిత్స పొందుతున్నట్లు తన ఎల్లో మీడియా ద్వారా ప్రచారం చేయించుకున్నారు. పులివర్తి నానికి ఎటువంటి గాయాలు కాలేదని ఆస్పత్రి వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ విషయాలను సిట్ వెలుగులోకి తీసుకొచ్చి వాస్తవాలను బయటపెట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

నాని అరాచకాలు

- ఎన్నిక అనంతరం టీడీపీ అభ్యర్థి నాని కూచువారిపల్లెకు చెందిన చంద్రగిరి ఏఎంసీ చైర్మన్ చంద్రశేఖర్రెడ్డి తల్లిని పక్కకు తోసేసి, ఆ ఇంటిపై పెట్రోల్ పోసి తగలబెట్టారు. ఇంట్లోని వస్తువులు కాలి బూడిదయ్యే వరకూ నాని, నాని అనుచరులు అక్కడే ఉన్నారు.
- కూచువారిపల్లిలో ఓ బాలుడిని స్వర్ణముఖి నది వద్దకు తీసుకెళ్లి అతనిపై యూరినేషన్ చేసి అమానవీయంగా చితకబాదారు.
- కూచువారిపల్లెలో రామిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్‌రెడ్డిని రక్షించడానికి వెళ్లిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని చుట్టుముట్టారు. ఆయన రెండు కార్లను పెట్రోల్ పోసి తగలబెట్టేశారు.
- మోహిత్‌రెడ్డి అంగరక్షకుడుగా ఉన్న ఈశ్వర్‌రెడ్డిని ఓ ఇంట్లో కట్టేసి కొట్టారు. మోహిత్ రెడ్డితోపాటు ఉన్న వేణురెడ్డిని బలవంతంగా కొటాల గ్రామం వద్దకు తీసుకెళ్లి చెప్పులతో కొట్టారు. వళ్లంతా వాతలు పడేలా చితకబాదారు.
- కూచువారిపల్లి రోడ్డుపై నిలబడి ఉన్న బాలుడు కవలికరెడ్డి మర్మాంగాలపై టీడీపీ అభ్యర్థి పులివర్తి నాని తన్ని గాయపరిచారు.
- తిరుపతి రూరల్ పరిధిలోని రామానుజంపల్లి పోలింగ్ కేంద్రం సమీపంలో నిలబడి ఉన్న ఉపేందర్‌రెడ్డి, మాధవరెడ్డి, ప్రదీప్‌రెడ్డిపై దాడికి తెగబడ్డారు.
- తిరుచానూరు ఎంపీటీసీ నరేష్‌రెడ్డిపై పులివర్తి నానీతోపాటు చిత్తూరు నుంచి వచ్చిన రౌడీలు ఇనుప రాడ్లతో విచక్షణారహితంగా దాడిచేశారు.
- పులివర్తి నానితో వచ్చిన రౌడీలు తిరుపతి రూరల్ మండలం, కుంట్రపాకం గ్రామ మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి కొడుకు అవినాష్‌రెడ్డిని ఒళ్లంతా బ్లేడ్లతో కోశారు.
- పాకాల మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ నంగా నరేష్ రెడ్డి కొడుకు లవంత్‌రెడ్డి రెండు చేతుల వేళ్ల రక్తం కారేలా కోసేశారు. బీటెక్ చదువుతున్న ఇతను ప్రస్తుతం పరీక్షలు కూడా రాయలేని పరిస్థితి.
- చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమం పూర్తిచేసుకుని తిరుపతి నుంచి ఇంటికి వెళ్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కారుపై కర్రలు, రాళ్లతో దాడి చేశారు.
- అగరాల గ్రామంపై మారణాయుధాలతో దాడులకు తెగబడ్డారు.
- 'తమ ప్రభుత్వం వస్తే మీ అంతు చూస్తాం. రోడ్లపై కూడా తిరగనివ్వం' అంటూ పులివర్తి నాని, అతని అనుచరులు చంద్రగిరి నియోజకవర్గ ప్రజలను నిత్యం ఫోన్లు చేసి భయపెట్టడం రివాజుగా మారుతోంది.
- పులివర్తి నాని భార్య సుధా రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతూ దాడులకు పిలుపునిచ్చారు.

దీనిపై సిట్ బృందం విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

శ్రీవారి దర్శనానికి 24 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది. క్యూకాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లన్నీ నిండాయి. క్యూ శిలాతోరణం వద్దకు చేరింది. శుక్రవారం అర్ధరాత్రి వరకు 71,510 మంది స్వామివారిని దర్శించుకోగా 43,199 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.63 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 24 గంటల్లో దర్శనం లభిస్తోంది.

ఐదంచెల భద్రత



సీసీ టీవీ కంట్రోల్ రూమ్‌ను తనిఖీ చేస్తున్న ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్



స్ట్రాంగ్ రూమ్ వద్ద సాయుధ బలగాల నిఘా

- జిల్లాలో 144 సెక్షన్ అమలు
- స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద 96 సీసీ కెమెరాలతో నిఘా
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్

తిరుపతి సిటీ: కౌంటింగ్ కేంద్రాల వద్ద ఐదంచెల భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్ కళాశాలలో భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌లను ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉన్నట్టు తెలిపారు. 200 మీటర్లలో రాష్ట్ర పోలీస్ బలగాలు, 100 మీటర్లలో రాష్ట్ర సాయుధ బలగాలు మోహరించాయన్నారు. పోలింగ్ రోజున, పోలింగ్ అనంతరం జరిగిన ఘటనల నేపథ్యంలో ఐదంచెల భద్రత ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. శ్రీపద్మావతి మహిళా వర్సిటీ రోడ్ పాయింట్ వద్ద నుంచి సరైన ధ్రువపత్రాలు ఉంటేనే లోనికి పంపుతున్నారని స్పష్టం చేశారు. జిల్లాలో 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు. స్ట్రాంగ్ రూమ్ పరిధిలో ఆరు గార్డ్ పాయింట్లు ఏర్పాటు చేసి నిరంతర నిఘా ఉంచినట్టు వెల్లడించారు. మొత్తం 160 మంది పోలీస్ బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. ఈవీఎంల భద్రత కోసం సుమారు 96 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నట్టు తెలిపారు.

మీడియా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్‌కుమార్‌మీనా పలు ప్రాంతాల్లో జరిగిన హింసాత్మక సంఘటనలపై అదనపు సూచనలు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో రాజకీయ హింసాత్మక ఘటనలకు సంబంధించి ఏదైనా సంఘటనపై స్పందించే క్రమంలో ప్రజలు, మీడియా, సంయమనం పాటించాలని సూచించారు. సందేహాలు ఉంటే జిల్లా ఎన్నికల అధికారి, ఎస్పీలను సంప్రదించి వివరణ తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, డీఆర్వో పెంచలకిషోర్, రిటర్నింగ్ అధికారి నిషాంత్‌రెడ్డి, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

సాక్షి మైత్రి మహిళ ఆధ్వర్యంలో

సాక్షి మైత్రి మహిళ

బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ

కార్యక్రమంలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందజేయబడతాయి

సాక్షి మైత్రి మహిళ ఆధ్వర్యంలో ఈనెల 24 నుంచి జూన్ 25వ తేదీ వరకు బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నారు. ఆదివారం మినహా మిగిలిన రోజుల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శిక్షణ ఇస్తారు.





శిక్షణలో నేర్పించే అంశాలు

- త్రెడ్డింగ్
- వ్యాక్స్
- పెడిక్యూర్
- మెనిక్యూర్
- బ్లీచింగ్
- స్కిన్ కేర్
- హెయిర్ కేర్
- వైట్నింగ్ ఫేస్ ప్యాక్స్
- డ్యాండ్రఫ్ ట్రీట్‌మెంట్
- హెయిర్ ఫాల్ ట్రీట్‌మెంట్
- హెయిర్ కట్స్
- హెయిర్ స్టైల్
- హెన్నా ప్రిపరేషన్
- డై అప్లికేషన్
- బ్రైడల్ మేకప్స్
- ఒబెసిటీ అండ్ న్యూట్రిషియన్ డైట్
- హెయిర్ మసాజ్
- కమ్యూనికేషన్ అండ్ గ్రూమింగ్
- ఫేషియల్స్
- యాంటి యేజింగ్, థర్మో హెర్బ్ ఫేషియల్స్

రిజిస్ట్రేషన్స్ స్వీకరించు తేదీలు

17-05-2024 నుంచి 23-05-2024 వరకు, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు

ఫీజు : రూ.3,000

వర్క్‌షాప్ షెడ్యూల్ తేదీలు

24-05-2024 నుంచి 22-06-2024 వరకు, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు

రిజిస్ట్రేషన్స్ మరియు శిక్షణా స్థలం : Ananga Beauty Studio @ Institute, Biragipatteda, Arch Road, Above Canara Bank, TIRUPATI

సంప్రదించాల్సిన నంబర్లు : 95534 54335, 96666 97219

శ్రద్ధాంజలి



Sri M.MOHAN KRISHNA, MCA

Software Engineer, GOOGLE

S/o Sri M.Adhinarayana, SBI, Retd.,

1985 2024

నీ అపురూపమైన మనస్సు, కల్మషం లేని చిరునవ్వుతో, ప్రేమానురాగాలతో మా అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసిన నీవు మా నుండి దూరమైన నిజాన్ని ఇప్పటికి, ఎప్పటికి జీర్ణించుకోలేము... మా కోసం మళ్లీ రావాలని నీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ...

[illegible]

అమ్మ: శ్రీమతి ఎం. సుగుణమ్మ

భార్య : శ్రీమతి డా॥ ఎం.ప్రియాంక, BDS

కుమారులు: [illegible] మరియు ఇతర కుటుంబ సభ్యులు

[illegible]: 19.05.2024 ఆదివారం ఉ॥ 9.00 గం॥లకు [illegible]

బంగారు తిరుచ్చిపై కల్యాణ వెంకన్న అభయం


బంగారు తిరుచ్చిపై ఊరేగుతున్న స్వామి, అమ్మవార్లు

చంద్రగిరి: శ్రీనివాస మంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారు శనివారం సాయంత్రం బంగారు తిరుచ్చిపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. వారపు ఉత్సవాల్లో భాగంగా ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి అభిషేక సేవను నిర్వహించి వజ్రవైఢూర్యాలు, మరకత మాణిక్యాలతో శోభాయమానంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. తదుపరి స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లను కల్యాణ మండపానికి వేంచేపు చేసి వైఖానస ఆగమోక్తంగా కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. సాయంత్రం ఊంజల్ సేవను చేపట్టారు. సర్వాలంకర శోభితుడైన శ్రీనివాసుడు, అమ్మవార్లతో కలసి బంగారు తిరుచ్చి వాహనంపై ఆసీనులై నాలుగు మాడవీధులలో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు.

అనుమానాస్పదంగా వివాహిత మృతి


మృతురాలు లక్ష్మీకావేరి


బిడ్డతో లక్ష్మీకావేరి (ఫైల్)

దక్కిలి: ఓ వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. ఈ ఘటన మండలంలోని వెంబలూరు గ్రామంలో తీవ్ర విషాదాన్ని నిపింది. మృతురాలి తండ్రి బ్రహ్మయ్య కథనం.. మోపూరు రోడ్డు గ్రామానికి చెందిన బ్రహ్మయ్యకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రెండో కుమార్తె లక్ష్మీకావేరిని(22) రెండేళ్ల క్రితం వెంబులూరు గ్రామానికి చెందిన పాయసం తిరుపాల్, రత్నమ్మ కుమారుడు శివరాజ్‌కు ఇచ్చి వివాహం జరిపించారు. కొంతకాలం వారి కాపురం సజావుగా సాగింది. తరువాత శివరాజ్‌తో పాటు తల్లిదండ్రులు అధనపు కట్నం కోసం లక్ష్మీకావేరిని వేధించడం ప్రారంభించారు. మధ్యలో ఓ సారి పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత లక్ష్మీకావేరి పుట్టింటికి చేరింది. తర్వాత కొన్నాళ్లకు మెట్టింటికి వచ్చింది. ఈ క్రమంలో శివరాజ్‌కు రెండో వివాహం చేయాలని శివరాజా తల్లిదండ్రులు నిశ్చయించారు. తీవ్ర మనస్తాపానికి గురైన లక్ష్మీకావేరి శనివారం ఉదయం ఉరి వేసుకొని తనువు చాలించింది. విషయం తెలుసుకుని వెంబులూరుకి వెళ్లగా తమ కుమార్తె కావేరి మృతదేహాన్ని ఇంటి బయట వరండాలో ఉంచి శివరాజా తల్లిదండ్రులు పరారయ్యారని మృతురాలి తండ్రి ఆరోపించారు. తమ కుమార్తె మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని, పోలీసులు విచారించి న్యాయం చేయాలని కోరారు.

తల్లి ప్రేమకు దూరం

కాగా కావేరి, శివరాజ్‌కు 8నెలలు క్రితం కుమార్తె జన్మించింది. తల్లి మృతి చెందడంతో చిన్నారి తల్లి ప్రేమకు దూరం కావడంతో స్థానికులను కంటతడి పెట్టించింది.

WANTED STAFF

తిరుపతి మరియు నెల్లూరు నందలి ప్రముఖ కార్పొరేట్ ఫెర్టిలిటీ సెంటర్ నందు పనిచేయుటకు ఈ క్రింది అనుభవం గల సిబ్బంది అర్జెంటుగా కావలెను.

- రిసెప్షనిస్టులు
- అకౌంటెంట్లు
- ఫార్మసిస్టులు
- కౌన్సిలర్లు
- స్టాఫ్‌నర్సులు
- ల్యాబ్ టెక్నీషియన్లు
- ఫ్లోర్ మేనేజర్లు
- మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు
- ఆఫీస్ బాయ్స్
- ఫెసిలిటీ మేనేజర్
- ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్

వివరములకు సంప్రదించవలసిన నెంబరు

80999 22900(ఉ.10గం॥ల నుండి సా.6గం॥ల మధ్య)

కౌంటింగ్‌పై ప్రత్యేక దృష్టి

తిరుపతి అర్బన్: సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు జూన్ 4వ తేదీన జరగనుంది. ఈ మేరకు ఓట్ల లెక్కింపునకు మార్గదర్శకాలను ఎన్నికల సంఘం విడుదల చేసింది. తిరుపతి శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలను జిల్లా యంత్రాంగం చేపట్టింది. ఏర్పాట్లపై కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ ప్రత్యేక దృష్టి సారించారు.

విధివిధానాలు

- కౌంటింగ్ కేంద్రాల వద్ద కౌంటింగ్ ఏజెంట్లతో పిచ్చాపాటిగా మాట్లాడకూడదు.
- స్ట్రాంగ్ రూమ్ నుంచి తెచ్చిన ఈవీఎం పెట్టెలకు సీల్ పరిశీలించిన తరువాతే వాటిని టేబుళ్ల వారీగా అందించాలి.
- 17సీ ఫారం-1, కంట్రోల్ యూనిట్ నంబర్, పోలింగ్ స్టేషన్ నంబర్లు సరిపోల్చుకోవాలి.
- కంట్రోల్ యూనిట్లు బ్యాలెట్ యూనిట్‌కు కనెక్ట్ చేసి స్విచ్ ఆన్ చేయాలి.
- సిస్టమ్ డిస్‌ప్లే అయ్యేంత వరకు వేచి చూడాలి. ఆ తరువాత టోటల్ బటన్‌ను ప్రెస్ చేసి 17సీ ఫారం-1తో సరిపోల్చుకోవాలి.
- కంట్రోల్ యూనిట్ అడ్రస్ ట్యాగ్ తొలగించాలి. పై కవర్ తీసి, వేసిన సీళ్లను తొలగించిన తరువాత 'రిజల్ట్ బటన్' ప్రెస్ చేయాలి.


శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వద్ద సిబ్బందికి సూచనలు చేస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

- అభ్యర్థుల వారీగా పోలైన ఓట్లను 17సీ ఫారం-2లో నమోదు చేయాలి. ఫారాన్ని కార్బన్ పేపర్ ద్వారా రెండు కాపీలు ఉండేలా చూడాలి.

ఓట్ల నమోదు అనంతరం అందులో ఏజెంట్ల సంతకం తీసుకోవాలి. ఒక ప్రతిని తమ వద్ద ఉంచుకుని, అసలు ప్రతిని 17సీ ఫారం-1కు పిన్ చేసి రో-ఇన్‌చార్జ్‌కు అందజేయాలి.

వీవీప్యాట్ల లెక్కింపు ఇలా..

- నియోజకవర్గంలో ఎంపిక చేసిన 5 పోలింగ్ కేంద్రాలకు చెందిన వీవీ ప్యాట్లను ఒకదాని తర్వాత ఒకటి లెక్కించాలి.

అసెంబ్లీ పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రాంతాలు

- గూడూరు- విశ్వేశ్వరయ్య బ్లాక్, మూడో ఫ్లోర్, రూమ్ నం.407
- సూళ్లూరుపేట-విశ్వేశ్వరయ్య బ్లాక్, సెకండ్ ఫ్లోర్, రూమ్ నం. 306
- వెంకటగిరి- సీవీ రమణ బ్లాక్, గ్రౌండ్ ఫ్లోర్, రూమ్ నం. 101
- చంద్రగిరి-లైబ్రరీ హాల్, కేఎల్ రావ్ బ్లాక్, ఫస్ట్‌ఫ్లోర్
- తిరుపతి-సీవీ రమణ బ్లాక్, సెకండ్ ఫ్లోర్, రూమ్ నం .312ఏ
- శ్రీకాళహస్తి-విశ్వేశ్వరయ్య బ్లాక్, ఫస్ట్ ఫ్లోర్, రూమ్ నం. 206
- సత్యవేడు- సీవీ రమణ బ్లాక్, మూడో ఫ్లోర్, రూమ్ నం.403

- వీవీ ప్యాట్ స్లిప్పును సంబంధిత ట్రేలో ఉంచాలి. పూర్తయిన తరువాత 25 చొప్పున కట్టగా కట్టాలి. స్లిప్పులు చిన్నవిగా ఉంటాయి కాబట్టి జాగ్రత్తగా వ్యవహరించాలి.
- వీవీ ప్యాట్ కౌంటింగ్ అనంతరం ఆర్‌ఓ పరిశీలిస్తారు. కౌంటింగ్ ప్రక్రియపై ఆర్వో సంతృప్తి చెందిన తరువాత స్లిప్పును సంబంధిత బాక్స్‌లో ఉంచి, విధుల్లో ఉన్న ఏర్వోకు అప్పగించాలి.

జిల్లాలో కౌంటింగ్ కేంద్రాలు

స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో తిరుపతిలో జూన్ 4వ తేదీన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ చేపట్టనున్నారు.

గూడూరు నియోజకవర్గం

- అసెంబ్లీ: విశ్వేశ్వరయ్య బ్లాక్- మూడో ఫ్లోర్, రూమ్ నం .407
- పార్లమెంట్‌కు: విశ్వేశ్వరయ్య బ్లాక్- మూడో ఫ్లోర్, రూమ్ నం.407

సూళ్లూరుపేట నియోజకవర్గం

- విశ్వేశ్వరయ్య బ్లాక్ : మూడో ఫ్లోర్- రూమ్ నం.306
- పార్లమెంట్‌కు : విశ్వేశ్వరయ్య బ్లాక్ - మూడో 3 ఫ్లోర్, రూమ్ నం.307

వెంకటగిరి నియోజకవర్గం

- అసెంబ్లీకి: సీవీ రమణ బ్లాక్, గ్రౌండ్ ఫ్లోర్, రూమ్ నం. 101
- పార్లమెంట్‌కు: విశ్వేశ్వరయ్య బ్లాక్, గ్రౌండ్ ఫ్లోర్, రూమ్ నం.105

చంద్రగిరి నియోజకవర్గం

- అసెంబ్లీకి: లైబ్రరీ హాల్, కేఎల్‌రావ్ బ్లాక్, ఫస్ట్ ఫ్లోర్
- పార్లమెంట్‌కు: మల్టీపర్పస్ హాల్, కేఎల్‌రావ్ బ్లాక్, గ్రౌండ్ ఫ్లోర్

తిరుపతి నియోజకవర్గం

- అసెంబ్లీకి: సీవీ రమణ బ్లాక్, సెకండ్ ఫ్లోర్, రూమ్ నం .312
- పార్లమెంట్‌కు: సీవీ రమణ బ్లాక్, సెకండ్ ఫ్లోర్, రూమ్ నం.301

శ్రీకాళహస్తి నియోజకవర్గం

- అసెంబ్లీకి : విశ్వేశ్వరయ్య బ్లాక్, ఫస్ట్ ఫ్లోర్, రూమ్ నం. 206
- పార్లమెంట్‌కు: విశ్వేశ్వరయ్య బ్లాక్, ఫస్ట్ ఫ్లోర్, రూమ్ నం. 207

సత్యవేడు నియోజకవర్గం

- అసెంబ్లీకి: సీవీ రమణ బ్లాక్, మూడో ఫ్లోర్, రూమ్ నం . 403
- పార్లమెంట్‌కు : సీవీ రమణ బ్లాక్, మూడో ఫ్లోర్, రూమ్ నం. 410

పరస్పర ఒప్పందాలతో ఆరోగ్యకర జీవనం


ఒప్పందాలపై సమావేశమైన ఎస్వీ వైద్యకళాశాల, ఎస్వీ విశ్వవిద్యాలయ అధికారులు

తిరుపతి తుడా: ఎస్వీ వైద్యకళాశాల, ఎస్వీ విశ్వవిద్యాలయ పరస్పర ఒప్పందం కారణంగా ఇటు విద్యార్థులకు, అటు అధ్యాపకులకు పరిశోధనలో మెలకువలు తెలుసుకోవడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎస్వీ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. శనివారం వైద్య పరిశోధనపై పరస్పర ఒప్పందాలపై మొదటి సమావేశం నిర్వహించారు. ఎస్వీ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి క్లినికల్.. నాన్ క్లినికల్ వైద్యులు, ఎస్వీ వైద్యకళాశాల, రుయా ఆస్పత్రి నుంచి పంపితే విశ్వవిద్యాలయ క్యాంపస్‌లో చదువుకుంటున్న విద్యార్థులకు, సిబ్బందికి మెరుగైన వైద్యం అందించడానికి, ఆరోగ్యంగా జీవించడానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఎస్వీ విశ్వవిద్యాలయంతో మొట్టమొదటిసారిగా పరస్పర ఒప్పందం కోసం సమావేశం నిర్వహించామన్నారు. వైద్య కళాశాల అదనపు వైద్య విద్యాసంచాలకులు, ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖరన్, ఎస్వీ విశ్వవిద్యాలయ రిజిస్ట్రర్ డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ నారాయణబాబు, ఎస్వీ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాళ్లు, డాక్టర్ వెంకటేశ్వర్లు (పరిపాలన), డాక్టర్ సునీత (అకడమిక్), డాక్టర్ సత్యనారాయణమూర్తి (పరిశోధనలు), డాక్టర్ శశికళ,(సామాజిక వైద్య విభాగం), ఎస్వీ విశ్వవిద్యాలయ చీఫ్ మెడికల్ ఆఫీసర్ సుధాకర్‌రెడ్డి, సీనియర్ టెక్నీషియన్ ముత్తువేలు, ఎస్వీ వైద్యకళాశాల పీఆర్వో వీర కిరణ్ పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు




ఆలయం ఎదుట అపోలో డైరెక్టర్ సంగీత, ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, మహారాష్ట్ర మంత్రి అనిల్‌పటేల్


తెలంగాణ ఆర్టీసీ ఎండీ సర్జనార్

తిరుమల: తిరుమల శ్రీవారిని శుక్రవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఇందులో అపోలో డైరెక్టర్ సంగీత, ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, తెలంగాణ ఎంపీ సంతోష్, మహారాష్ట్ర మంత్రి అనిల్‌పటేల్, తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఎండీ సర్జనార్ ఉన్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు అందించగా.. టీటీడీ అధికారులు ఘనంగా లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు.

గుర్తు తెలియని వాహనాన్ని ఢీకొన్న కారు

– అక్కడికక్కడే యువకుడి మృతి

చంద్రగిరి: ఆగి ఉన్న గుర్తుతెలియని వాహనాన్ని కారు ఢీకొన్న ఘటనలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన శనివారం తెల్లవారుజామున పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారి, ఐతేపల్లి సమీపంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు... రేణిగుంట మండలం, ఆర్.మల్లవరానికి చెందిన సందీప్(31) వ్యక్తిగత పనులపై శుక్రవారం రాత్రి చిత్తూరుకు కారులో పయనమయ్యాడు. అనంతరం పనులు ముగించుకుని శనివారం తెల్లవారుజామున చిత్తూరు నుంచి తిరుపతికి వస్తున్న క్రమంలో ఐతేపల్లి వద్ద గుర్తు తెలియని వాహనం ఆగి ఉండడంతో దాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో సందీప్ అక్కడికక్కడే మృతి చెందాడు. కారు నుజ్జునుజ్జయ్యింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

కారు ఢీకొని బేల్దారి మృతి

పెళ్లకూరు: గుర్తుతెలియని కారు ఢీకొని బేల్దారి మృతిచెందిన ఘటన శనివారం రాత్రి నాయుడుపేట-పూతలపట్టు జాతీయ రహదారి, చెంబడిపాళెం గ్రామం వద్ద చోటుచేసుకుంది. స్థానిక ఎస్‌ఐ శ్రీకాంత్ వివరాలు.. నెల్లూరులోని భగత్‌సింగ్ కాలనీకి చెందిన అలీషైర్(37) బేల్దారి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. చెంబడిపాళెం పరిసర ప్రాంతాల్లో ఓ మేస్త్రీ వద్ద పనిచేసి, పనులు పూర్తయ్యాక గ్రామ సమీపంలో రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తున్నాడు. అదే సమయంలో నాయుడుపేట నుంచి తిరుపతి వైపు వెళుతున్న కారు అతి వేగంగా ఢీకొట్టడంతో అలీషైర్ తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడు పేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

ఎంబీయూలో అంతర్జాతీయ సమావేశం


రాష్ట్ర హెల్త్‌కేర్ సైన్స్ కౌన్సిల్ చైర్‌పర్సన్ డాక్టర్ మాధవిని సత్కరిస్తున్న ఎంబీయూ వీసీ ప్రొఫెసర్ నాగరాజ్ రామారావు

చంద్రగిరి: మండల పరిధిలోని మోహన్ బాబు యూనివర్సిటీ(ఎంబీయూ)లో శనివారం అలైడ్ హెల్త్ కేర్ సాంకేతిక పురోగతిపై అంతర్జాతీయ సమావేశం నిర్వహించారు. ఎంబీయూ వీసీ ప్రొఫెసర్ నాగరాజ్ రామారావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర హెల్త్‌కేర్ సైన్స్ కౌన్సిల్ చైర్‌పర్సన్ డాక్టర్ మాధవి, సీఎంసీ వేలూరు ప్రముఖ రేడియోలజిస్టు డాక్టర్ సంతోష్ బాబు, చెన్నై కావేరి ఆస్పత్రి చీఫ్ బయోకెమిస్ట్రీ డాక్టర్ సెల్వకుమార్‌లు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత వైద్య ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ప్రాముఖ్యతను వివరించారు. మెడికల్ టెక్నాలజీలో ఏఐ ద్వారా వ్యాధులను నిరూపించడంపై చర్చించారు. అనంతరం రాష్ట్ర హెల్త్‌కేర్ సైన్స్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ మాధవిని సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ 10th / INTER / DEGREE ఫెయిల్ అయ్యారా? Don't Worry! Complete in Short period & Join further Studies in 2024-25 Academic Year. Pass Guarantee Guidence. Ph : 90599 10102

COMPUTER EDUCATION

■ Regd. by Govt.of A.P కోర్సులు: DCA, PGDCA,MS-Office, DTP, Tally, C, C++, Java, Python, Oracle, VB, Spoken English, 663, భవానీనగర్,తిరుపతి. ✆ 9440706077.

DIRECT FINAL YEAR

■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry 9381287629

Real Estate

FLATS FOR SALE

■ చిత్తూరు తోటపాళ్యంలో 1300 చ.అ. 2 BHK Flat. కారు పార్కింగ్‌తో అమ్మకమునకు కలదు. సంప్రదించండి సెల్: 94403 71175.

■ Tirupati Near Vaikuntapuram Arch L.C.Residency 1st Floor, 106, South Face 1055 Sft Fully Wood Work. Contact Cell: 95427 06554.

■ Tirupati - Premium Flats near Delhi public School,High quality, premium Flats Being built by a Structural Engineer, only 4 Flats available. Contact: 93 93 93 99 70.

■ శ్రావ్య మనోహర్ అపార్ట్‌మెంట్, 5స్టార్ తాజ్ హోటల్ దగ్గర, రఘునాథ్ రిసార్ట్స్ 2BHK Flat 1330 Sft.ఈస్ట్ ఫేసింగ్ గల ఫ్లాట్ అమ్మబడును. నో బ్రోకర్స్. ఫోన్ : 98490 46637

FOR SALE

■ SCHOOL FOR SALE. A Profitably Running School from LKG-VII Class,Near Chittoor Town for Sale. Minimum Investment Rs.2.00 to 2.5 C. Contact: 08572-295740, 9959293203.

PLOTS FOR SALE

■ Tuda Approved Plots available in Bhanu & Sri Shakti Gardens,Near Fastest Growing Tirupati International Air Port Corridor, ✆ 9542003777.

■ నేషనల్ హైవే ఆనుకొని తిరుపతి IIT, IISER దగ్గర అయోధ్యా టౌన్‌షిప్ నందు అతి తక్కువ ధరకే ఫైనల్ అప్రూవ్ ప్లాట్లు కలవు. డైరెక్ట్ ఓనర్. 9502774175, 7995992114.

■ Site for Sale, Near Padmavathi Flour Mill, Renigunta Road, West Face, 32 Ankanams, Plan Approved, Call: 8790195605.

■ సూళ్లూరుపేట, కోటపోలూరు జంక్షన్ మున్నాభాయ్ దాబా దగ్గర ప్లాట్ నెం. 14 (53x35) అడుగుల కొలతలతో ఇండ్ల స్థలము అమ్మబడును.9441235968, 6301387982.

■ Direct Owner Plots తిరుపతి రూరల్ చెర్లోపల్లి సర్కిల్‌కు, New 100 Feet Bypass Road కు దగ్గర్లో West Face గల 26x51 అ.ల & 26x56అ.ల ప్లాట్లు అమ్మబడును.9989414021.

■ ఏర్పేడు నుండి వెంకటగిరి, IIT, IISER కు అగ్రవల్ సెంటర్ నందు 1 అంకణం - 32000/-, వాంపల్లి సర్కిల్‌నందు, 1అంకణం-18,000/- తక్షణ గృహనిర్మాణానికి అనువైన Plots. Ph: 99860 66111

TOLET

■ చిత్తూరు SBI కాలనీ 2వ వీధిలో 1,700 చ.అ.గల 2BHK గ్రౌండ్ ఫ్లోర్ అద్దెకు ఇవ్వబడును. ఐంటీకి, ఆఫీసులకు అనుకూలం, అన్ని సౌకర్యములు కలదు. సంప్ర: 9177773373.

■ తిరుపతి తిరుచానూరు రోడ్డు RBL బ్యాంక్ పక్క రోడ్‌లో మోటార్ వర్కర్స్ కాలనీ నందు 2 BHK ఇండిపెండెంట్ ఇల్లు కమర్షియల్ కొరకు అద్దెకి ఇవ్వబడును. 9491310655.

■ 3BHKఅత్యాధునిక వసతులతోతూర్పు, పడమర ముఖం కలిగిన, వాస్తు, కబోర్డులు, 24 గం.ల నీటి సౌకర్యం,Opp. గ్రేస్‌ప్లెసిడెన్సీహోటల్,బ్యాంక్ ఎంప్లాయిస్ కాలనీ, 2ndలేన్,కొండూరు రెసిడెన్సీలో బాడుగకు కలదు, తిరుపతి, ✆ 9848226551.

BUSINESS SERVICE



BUSINESS OFFER

■ పెట్టుబడి పెట్టగల 7th-PG స్త్రీ/పు మా సంస్థ నిర్వహించు సెల్‌ఫోన్ ద్వారా సర్వే వ్యాపారములో భాగస్వాములుగా చేరి నెలకి అత్యధిక సంపాదన పొందగలరు. ఫోన్ 8179021318

■ We Are Ready to Invest Long Term Projects All Over the World. Contact: +91 8754809650

MARRIAGE SERVICES

వధువు కావలెను

■ కమ్మ, వయస్సు:32 సం., ఎత్తు: 5'.7", Cast No Bar, Pvt Job, 30,000 P.M. జీతం వస్తున్న వరుడుకు వధువు కావలెను సంప్ర: 93921 62423.

MARRIAGE CONSULTANCY

■ శ్రీనివాసా మ్యారేజ్ లింక్స్. 1st మ్యారేజ్ & 2nd మ్యారేజ్ సంబంధాలు అన్ని కులాల వారికి చూడబడును. సెల్: 7601022878, 9177343293.



Wanted

■ Reputed Industrial Lubricants Brand require 4 Plus Yrs Sales Mgr/Exe with on Field Sales Exp. or any Industrial Product Exp. 2 Wheeler Must. Good Sal+Inc. hpclcfa@gmail.com, ✆ 9445677000.

■ T మాస్టర్ కావలెను. గార్లికా రెస్టారెంట్ ఎదురుగా, చెక్‌పోస్ట్ దగ్గర, తుమ్మలగుంట ఆర్ట్స్ ప్రక్కన, తిరుపతి, సంప్రదించండి సెల్: 9701136156.

■ ప్రముఖ హోటల్లో పనిచేయుటకు ప్యూర్ వెజిటేరియన్ మాస్టర్స్, కిచెన్ స్టాఫ్ మరియు సర్వీస్ బాయ్స్ కావలెను. ఆసక్తి కలవారు సంప్ర: 99696 64113, 95425 68888.

■ తిరుపతిలో ప్రముఖ నర్సింగ్ కాలేజ్ హాస్టల్ లో పనిచేయుటకు లేడి వంట మనుషులు, వాచ్‌మెన్, అటెండర్స్,కంప్యూటర్ ఆపరేటర్(M), B.Sc,M.Sc నర్సింగ్ ఫ్యాకల్టీ కావలెను. సంప్ర: 7207275555.

■ Wanted Teachers and Watchmans, LKG to 10th all Subjects & IIT Maths CBSE Curriculum Sal: 15K to 35K, Mangalam Tirupati, ✆ 7893113557.

■ తిరుపతి Maruthi Water Service (Car Wash)లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ,యువకులు కావలెను. మంచి జీతం, భోజన వసతి కల్పించబడును. 7013330459.

■ Wanted Marketing Executives, Tele Callers, Office Assistants Male/ Female. B.Tech / Degree with Computers. Dr.Gindi's IAS Academy, M.R.Palli Circle, Tirupati, 7815938388.

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ 8500/- మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సప్ చేయగలరు. 95028 15217

■ హరీశ్వర్ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ /నర్సులు కావలెను. ఉచిత వసతి+భోజనం. జీ. 18K. ఫోన్. 9640258889, 9640468899

■ తిరుపతిలో నూతనంగా ప్రారంభించిన హోటల్‌లో పనిచేయుటకు అనుభవం గల (Room Boys) రూం బాయ్స్ & లేడీస్ (Ladies) కావలెను. ✆ 8801880415.

■ Urgently Required Fresher Computer Operator and Mkt Executives for a reputed Pvt Company in Lakshmipuram Circle, Whats App your Resume to:9154355625.

■ ఇండియన్ సైంటిఫిక్ కంపెనీ, K.K. లేఔట్ తిరుపతి నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, డెలివరీ బాయ్స్ కావలెను. ✆94400 96441, 96662 23197.

■ రేణిగుంట, తిరుపతి పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూరిటీ సూపర్ వైజర్ కావలెను. ఉచిత వసతి, జీతం: 10K To 11K. ✆ 90309 44333, 95051 44333.

■ తిరుపతి, ఎం.ఆర్.పల్లి పోలీస్‌స్టేషన్ ప్రక్కన ఉన్న ఆత్తూరు ఫ్యామిలీ దాబా నందు పనిచేయుటకు అనుభవం గల క్యాషియర్, Stewards, Accountant, మైంటెనెన్స్ సూపర్‌వైజర్ కావలెను. ✆ 8977051210

■ సంతోష్ చైల్డ్ డెవలప్‌మెంట్ క్లినిక్‌లో లేడీస్‌స్పీచ్ థెరపిస్ట్‌లు,ఫిజియోథెరపిస్టులు,B.Ed/D.Ed స్పెషల్ ఎడ్యుకేటర్స్, రిసెప్షనిస్ట్ (ఇంటర్/డిగ్రీ) కావలెను.రెడ్డి&రెడ్డికాలనీ, తిరుపతి, 8121556687.

■ షిర్డిసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ ఆఫీస్ అసిస్టెంట్స్, నర్సులు, లేడీ కేర్ టేకర్స్, ఆయాలు, డ్రైవర్స్, భార్యాభర్తలు కావలెను. ఫోన్ 9391036931, 9246585901

■ నాయుడుపేట పట్టణంలోని SVR ఇంటీరియర్స్ ఆఫీసు నందు పని చేయుటకు MS Office కంప్యూటర్ అనుభవం కలిగిన యువతులు కావలెను. సంప్ర: 9492312412, 9573386997.



■ Principal, Trained and UnTrained Teachers for all Subjects,Drivers, Ayas, PET, Craft, Dance, Music Teachers Wanted for a School in Chittoor. ✆ 9989137367.

■ ATN's జూనియర్ కాలేజ్ నందు పని చేయుటకు ఆఫీస్ అటెండర్ Floor Incharge నాన్ టీచింగ్ స్టాఫ్, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. 9848789698, 9963053520.

■ Wanted to work as Computer Operator Cum Receptionist (M/F) in reputed Institute at Prakasam Road, Tirupati, ✆ 9866726526.

■ Wanted Teachers for Primary, Higher Classes and P. E.T , Dance, Karatee, Handwriting Teachers also. Cell: 9100577855.

■ A to Z Company ఉద్యోగ అవకాశాలు 10th P/F, Annamayya Marge, Tirupati మీ ఊరు నుంచే పనిచేయొచ్చు. సంప్రదించండి సెల్: 8143663471.

■ లేడీస్‌కు టూ వీలర్ డ్రైవింగ్ నేర్పించబడును. ఇంటి వద్దకు వచ్చి పికప్ మరియు డ్రాప్ చేయబడును. సంప్ర: 8686110919, 9182065093.

■ S.V.సినిమాస్ (అంబిక థియేటర్, చంద్రగిరి) థియేటర్ లో పనిచేయుటకు స్టాఫ్ కావలెను. సంప్రదించండి సెల్: 9014359555.

■ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. నెల్లూరు, తిరుపతి, కర్నూలు, నంద్యాల, అనంతపురం, బద్వేల్, ఒంగోలుకు. 12 గం॥ డ్యూటీ. 45-50 సం. లోపు మగవారికి. 72880 04466, 72880 04477.

■ ఎన్నో ఆల్‌ఇండియా ర్యాంక్‌లుసాధించిన CLAT కోచింగ్ ఇనిస్టిట్యూట్‌లో అడ్మిషన్లు చేయుటకు, Maths,Englishచెప్పుటకుస్టాఫ్&ఆఫీస్ బాయ్ తిరుపతిలో కావలెను. ఫోన్: 81259 74598.

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ. 90/-
ప్రతి ప్రకటనపై G.S.T 5% అదనం
Contact
9705444178
9951602970

■ DR. C. R. Reddy College of Arts & Science (Affiliated S.V. University, Tirupati, A.P), Thottambedu(M), Srikalahastri. Email: drcrreddy college @gmail.com. Courses Offered :B.A, B.BA /B. Com,C.A. / B. Sc. Wanted Staff to teach at Degree level. 1.Lectures : Telugu, Commerce, Management, Botany, Microbiology,Computer Science and Mathematics. 2.Office Admn:P.G. with Computer Knowledge. Cell: 9440259750, 9441498834.

■ తిరుపతి, పద్మావతిపురం, R.C.రోడ్డులో టైల్ షాపు లో పనిచేయుటకు సేల్స్ బాయ్స్ & సేల్స్ గర్ల్స్ కావలెను. సంప్రదించండి సెల్: 94413 29190.

■ డిగ్రీ పూర్తి చేసిన యువతీ/యువకులకు ఇంటి వద్ద నుండే ప్రముఖ MNCతో పనిచేసుకునే అవకాశం. Part Time 20K+, Full Time 50K+ సంపాదించుకునే అవకాశం. జీవితంలో ఆర్థికంగా ఎదగాలనే కసి, తపన ఉన్నవారు మాత్రమే మీ పేరు, ఊరు,నెంబర్ వాట్సాప్ చేయండి. 91337 38262

సాక్షి హెల్త్‌కేర్

CARDIOLOGY

■ డా॥సి.వెంకటరమణ,M.D,D.M(కార్డియాలజీ),ప్రముఖ గుండెవైద్యనిపుణులు,సంపూర్ణ గుండె చికిత్స, 2Dఎకో,చిన్నపిల్లలగుండెస్కానింగ్,ఆంజియోగ్రామ్,ఆంజియోప్లాస్టి,వెంటిలేటర్ సదుపాయం,24గం॥ఐంటి న్సివ్ కేర్‌సదుపాయం. APSPDCL,గవర్నమెంట్ఉద్యోగస్తులకు రీఇంబర్స్‌మెంట్ సౌకర్యం. గుండెకు సంబంధం లేని ఏ సమస్యకైనా సంప్ర:వెంకటరమణ గుండె &మెట్రో టీహాస్పిటల్,10-3-206 /ఎ8/ఎ,రెడ్డి&రెడ్డి కాలని,తిరుపతి.9490109100,0877-2258183

CHEST PHYSICIAN

■ డా॥గండికోట గురుప్రసాద్, MD (చెస్ట్) ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు, ఉబ్బసము,న్యూమోనియా,టి.బి.చూడబడును.సంప్ర:శ్రీనన్‌షైన్‌హాస్పిటల్,(రిలయన్స్ ఫుట్ ప్రింట్ ప్రక్కన) K.T. రోడ్డు, తిరుపతి,8099937393, 8099937392.

■ డా॥డి.తిరుమల,MD(చెస్ట్)శ్రీజాగృత్ చెస్ట్&డె స్తహాస్పిటల్,శ్వాసకోశవ్యాధులనిపుణులు.ఆస్మా, ఆయాసం,నెమ్ము,దగ్గు,TB,కోవిడ్‌సమస్యలకుసంప్ర భారతీకాలనిమెయిన్‌రోడ్డు,తిరుపతి, 9441174811.

■ డా॥ఎస్.సుబ్బారావు,MD(చెస్ట్)ఊపిరితిత్తుల వ్యాధులనిపుణులు. 24గం. అత్యవసర కేసులు, రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. S.V.ఆర్థో & చెస్ట్‌హాస్పిటల్.DBRరోడ్డు,1వరైట్‌క్రాస్,నారాయణ కాలేజ్ వెనుక,TPT. 0877-2254208, 7416110259.

DIAGNOSTIC CENTER

■ మెడిలైఫ్ డయాగ్నోస్టిక్ సెంటర్, రెడ్డి&రెడ్డి కాలని, తిరుపతిలో అన్నిరకాల మాస్టర్‌హెల్త్‌చెకప్,డయాబెటిక్ ప్యాకేజీలు,థైరాయిడ్,లివర్,కిడ్నీ,జ్వరాలు హార్మోన్లు,విటమిన్లు,రక్త,మూత్రపరీక్షలు,డిజిటల్ ఎక్స్‌రే, ఇసిజి,అల్ట్రాసౌండ్‌స్కాన్,2Dఎకో,బయాప్సీ,డయాబెటిక్‌ఫుట్‌పరీక్షలసదుపాయంకలదు. 9666138962.

EYE CARE CENTRE

■ డా.P.A.S.చలపతిరెడ్డి,MS(Oph).డా. I.Thanusha M.S(Oph), సప్తగిరి ఐ కేర్ సెంటర్, TML Bypass Rd,TPT,కంటి వైద్యనిపుణులచే కంటిపరీక్షలు,ఆపరేషన్లు&జర్మన్ టెక్నాలజీతోపవర్ అద్దాలు వాడుతున్న వారికి లాసిక్ లేజర్ చికిత్సచేయబడును.వీరు(మదురై),Bangalore,Hyd, చెన్నైలోప్రత్యేక శిక్షణపొందినారు.(Govt.Empo's రీఇంబర్స్‌మెంట్Insurance &(EHS)ఆరోగ్యశ్రీ, 2280488,9849012366,Time:9.30A.M-8P.M.

NEUROLOGIST

■ డా.కె.వీరబ్రహ్మం బాబు,M.D(Med),D.M(Neuro)పక్షవాతం(Strokes),I.C.U(24hrs)ఫిట్స్(మూర్ఛ),తలనొప్పి,మైగ్రేన్,తలతిరుగుట,తిమ్మిర్లు,మెడ,నడుము,కండరాలనొప్పులు.సంప్ర: సాయినారాయణ న్యూరో&మెటర్నిటీకేర్, DBR హాస్పిటల్ వెనుక,కొర్లగుంట,తిరుపతి. ✆ 9494403825.

■ డా॥M.సుధాకర్‌రావు M.D(Gold Medalist) D.M. (Neurology) అన్ని రకముల మెదడు, వెన్నుపూస,నరముల జబ్బులు చూడబడును. సుధాకర్ న్యూరో క్యూర్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి,0877-2250600,9949916060.

RHEUMATOLOGY

■ డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలజిస్ట్-కీళ్లవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజీ సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి, 9391344644, 9704582045.

